# నిర్ణయం

ఎ.యం. అయోధ్యారెడ్డి

ఆసలే ఇన్స్పెక్షన్ రోజులు.

ఆ సమయంలో భానుమూర్తి లీవ్‌కి అప్లయ్ చెయ్యటం నా కెంత మాత్రం నచ్చలేదు. భాను మూర్తి మా ఆఫీసులో యు. డి. సి.

పదిహేను రోజులుగా బాస్ లేరు. ఢిల్లీకి పని మీద వెళ్ళారాయన. ఆ ఆఫీసుకి అసిస్టెంటు మేనేజర్నైన నేను.., రెస్పాన్సిబులిటీ అంతా మోయాల్సి వచ్చింది.

ఎల్డీసీ విశ్వనాథం పెళ్ళి అంటూ సెలవు తీసుకొని వారం రోజులు అవుతోంది. అదీగాక, నిన్నట్నుంచి హెడ్ గుమాస్తా వెంకటస్వామి కూడా లేడు—భార్యకు డెలివరీ కష్టమై, ఆపరేషన్ జరిగితే.. లీవ్ పెట్టి ఆదరా బాదరా వెళ్ళి పోయాడు..

ఇప్పుడు మళ్ళీ భానుమూర్తి...!

ఇలా ఆఫీసరు మొదలుకొని, గుమాస్తా వరకూ. అందరూ సెలవుల్లో ఉండి పోతే.. ఇక్కడ పను లెట్లా జరుగుతాయి...?

ఏమైనా కానీ, భానుమూర్తి పెట్టుకున్న నాలుగు రోజుల సెలవు శాంక్షన్ చెయ్యొద్దని నిర్ణయించు కున్నాను.

వెంటనే బెల్ నొక్కాను. అఫీసు ప్యూన్ వీరన్న లోపలకొచ్చి.. వినయంగా చేతులు కట్టుకుని నిల బడ్డాడు.

"వెళ్ళి భానుమూర్తిని పిల్చుకురా" అని ఆర్డరు జారీ చేశాను..

ఐదు నిముషాల తర్వాత, స్వింగ్ డోర్స్ నెట్టుకొని మెల్లగా లోపల అడుగు పెట్టాడు భానుమూర్తి.

"గుడ్ మార్నింగ్ సార్!" వచ్చి రాగానే మర్యాదగా విష్ చేశాడు.

బదులుగా నేను తలను కొద్దిగా ఎత్తి "మార్నింగ్" అన్నాను తీవిగా.

కింద ఫైళ్ళలోకి ఒక మారు దృష్టి సారించి తిరిగి చూపుల్ని పైకెత్తి అతని పైకి ప్రసరింప జేస్తూ అన్నాను—

"సిడౌన్ ప్లీజ్"

"ఫరవాలేదు సార్.. చెప్పండి" కూర్చోకుండానే అన్నాడు భానుమూర్తి.

"నో.. నో! టేక్ యువర్ సీట్ మిస్టర్ మూర్తీ!"

నా ఎదుటి కుర్చీలో కూర్చున్నాడు మూర్తి ఈ మాటతో.

"ఈ లీవ్ అప్లికేషన్ మీదేనా?" దానివైపు కొద్దిగా ఎత్తి తిరిగి దించేస్తూ ప్రశ్నించాడు.

"యస్ సర్.. నాదే..!"

"చూడు మిస్టర్..! ఈ ఇన్స్పెక్షన్ జరుగుతున్న రోజులనీ, ఇప్పుడు లీవ్ గ్రాంటు అవడం కష్టమనీ.. నీకు తెలియదా?"

"తెలుసు సార్..! కానీ.."

విస్మయ కోపం పొంగుకు వచ్చింది నాకు, అతను తెలిసీ ఈ లీవ్ అప్లయ్ చేసినందుకు.

ఈ మధ్య ప్రతి చిన్న విషయానికీ నాకు కోపం వచ్చేస్తోంది దీనికి కారణం ఆఫీసులో పని పూర్తవక నేను సతమతమౌతూ ఉండటమే.

విచిత్రంగా భానుమూర్తి వేపు చూశాను. అ చూపుల కతను కొద్దిగా తడబడ్డాడు. తల వెంటనే కిందకు దించేసుకున్నాడు.

"వాట్ డూ యూ మీన్ మిస్టర్ మూర్తీ! పోయిన నెలలోనే కదా.. చెల్లెలి పెళ్ళికని ఏడు పది రోజుల లీవ్ తీసుకున్నావు..? మళ్ళీ ఇప్పుడు సెలవు కావాలంటున్నావు. ఈ గడ్డు రోజుల్లో అసలే నేను పని కాక చస్తుంటే.., మాటికీ మాటికీ లీవ్ తీసుకొంటూ మీరు దర్జాలు వెలగ బెడుతున్నారు—"

నా చీవాట్లన్నింటినీ మౌనంగా భరించాడు భానుమూర్తి. తర్వాత మెల్లని స్వరంతో అన్నాడు.

"సారీ సార్! తప్పని సరి పరిస్థితుల్లో నేనీ సెలవు పెట్టాల్సి వచ్చింది. మా మదర్‌కి సీరియస్‌గా ఉందని వూరు నుంచి టెలిగ్రాం వచ్చింది. నేను తప్ప ఆమెకీ ప్రపంచంలో మరెవ్వరూ లేరు సార్. ఆమెకు నేనంటే ప్రాణ సమానం. ఎంతో సీరియస్‌గా ఉంటే తప్ప ఇలా టెలిగ్రామ్ ఇవ్వరు. బహుశా ఇవే ఆమెకు చివరి ఘడియలేమో..! నేను వెళ్ళక తప్పదు సార్..!"

భయపడుతూనే చెప్పినా అతని స్వరంలో చెక్కు చెదరని దృఢత్వం కన్పించింది నాకు.

అతను చివరగా మాట్లాడిన మాటలు, నా హృదయంలో ఏ మూలనో దూసుకుని పోయి ఏవో బాధల గాథల్ని వెలికి తీయసాగాయి.

కానీ.. నిగ్రహించుకున్నాను—

నా పదవి తాలూకు అహంభావాన్ని ప్రదర్శిస్తూ తీవ్రమైన కంఠంతో అన్నాను —

"నో..! వీల్లేదు మిస్టర్ మూర్తీ.. నేనీ సెలవు గ్రాంటు చేయలేను—"

"అలా అనకండి సార్! నేను అర్జంటుగా వెళ్ళాలి. నా ఆందోళన అర్థం చేసుకోండి ప్లీజ్!"

అతని అభ్యర్థన నన్నేమీ కదిలించలేక పోయింది. ముందున్న ఫైలుని విసుగ్గా మూసేస్తూ "లాభం లేదు మిస్టర్! ప్రతి ఒక్కరూ ఇలా ఏదో సాకుతో లీవ్‌కి అప్లయ్ చేస్తే.. వాటిని నేను గ్రాంటు చేస్తూ పోతే.. మరింక ఆఫీసులో మిగిలేది ఎవరు?" అన్నాను.

"ఇది.. సాకు కాదు సార్.. నిజంగానే.."

భానుమూర్తి ఏదో చెప్పబోయాడు, నేను వినిపించుకోలేదు.

"మిస్టర్! నువ్వింక వెళ్ళవచ్చు." కటువుగా అన్నాను.

ఒక్క క్షణం అచేతనంగా నిలబడి పోయిన భానుమూర్తి, మరో క్షణం తర్వాత తేరుకున్నాడు.

జేబులోంచి కాగితమూ, కలమూ బయటకు తీసి చకచకా ఏదో రాశాడు. రాయటం పూర్తవగానే కాయితాన్ని నా టేబుల్ మీద పేపర్ వెయిట్ కిందుంచాడు.

"ఏమిటిది?" అన్నాను తీవ్రంగా చూస్తూ.

"రిజగ్నేషన్" స్థిరంగా అన్నాడు భానుమూర్తి.

"అనవసర పట్టుదలకి పోయి, నువ్వేం చేస్తున్నావో.. తెలుస్తోందా మిస్టర్ మూర్తీ!"

మూర్తి ఏ మాత్రం తొణక్కుండా చూపుల్ని నిటారుగా ఎత్తి నా మీదికి ప్రసరింపజేస్తూ గంభీరంగా అన్నాడు.

"తెలుసు సార్! ఈ ఉద్యోగం వదులుకుంటే.. మళ్ళీ మరోకటి సంపాదించుకోవటం ఎంత కష్టమో నాకు బాగా తెలుసు. కాని, మొట్ట మొదటి నా కర్తవ్యం తల్లిని రక్షించుకోవటంగా భావిస్తాను నేను. ఆ కర్తవ్యానికి అడ్డు తగిలే ఈ ఉద్యోగం నాకు అక్కర్లేదు.

ఈ ఉద్యోగమే కాదు— మరేదైనా నాకు అవసరం లేదు.

ఈనాడు నేనీ స్థితిలో ఉన్నానంటే.. దీని వెనక నా తల్లి శ్రమ పలురూపాల్లో ఉంది సార్. ఆమె దేహంలోని ప్రతి రక్త బిందువునూ నాకోసం వెచ్చించి పెంచింది. ఆమె నాకో దేవతా సమానం సార్.

ఆమె సుఖంగా.. ఆనందంగా ఉన్ననాడు ఇటువంటి ఉద్యోగాలు ఎన్నయినా సంపాదించుకోగలను. సెలవ్!" గిరుక్కున వెనుదిరిగి, విసురుగా తలుపు తెర్చుకుని బయటకు వెళ్ళి పోయాడు.

నేను విశ్చేష్టుడినై అట్లానే చూస్తుండి పోయాను.

'మొట్టమొదటి నా కర్తవ్యం.. తల్లిని రక్షించుకోవటం. ఆమె ఆనందంగా ఉన్ననాడు ఇటువంటి ఉద్యోగాలు ఎన్నయినా సంపాదించుకోగలను'.

ఎంత గొప్పగా చెప్పాడు భానుమూర్తి..? కన్న తల్లి మీద ఎంత ప్రేమ..? ఆ కర్తవ్యాన్ని నెర వేర్చుకోడానికి బతుకు తెరువునే వదులు కున్నాడు.




అతనిలో ఉన్న వ్యక్తిత్వం నాకెందుకు లేక పోయింది? నా కర్తవ్యమేమిటో నేను పూర్తిగా మర్చిపోయాను.

అవును..! నేను పూర్తిగా మర్చిపోయాను.

ఏదో నిస్సత్తువ నన్ను ఆవహించింది. అట్లాగే కుర్చీలో చేరగిలబడిపోయాను.

నా కళ్ళ ముందు ఏవో వలయాలు..

ఆ వలయాలు సుళ్ళు తిరుగుతూ గతాన్ని తట్టి లేపాయి.

• • •

నాకు తల్లి లేదు.—

నన్ను కని, ఆమె పురిట్లోనే కళ్ళు మూసింది.

పుట్టగానే తల్లిని మింగాడన్న అపవాదుని గుండెల మీద ఆభరణంగా వేశారు లోకులు.

ఈ అపవాదుకి నాన్న ఇసుమంత కూడా చలించలేదు. నన్ను తన గుండెల మీద వేసుకొని కంటికి రెప్పలా సాకాడు.

ఒకానొక ఎలిమెంటరీ స్కూల్లో టీచరాయన. అటు ఉద్యోగం, ఇటు ఇంటి బాధలూ.., ఈ రెంటికి తోడు నా సంరక్షణా భారమూ— వీటన్నిటితో సతమతమైన నాన్న ఒక విధంగా నరకాన్నే చవి చూశాడు. కాని, ఆయన మనసు గొప్పది.

ఆ నరకంలోనే స్వర్గాన్ని వెతుక్కుంటూ కష్టాలన్నింటినీ చిరునవ్వుతో భరించాడు.

నిజానికి ఆయన స్వర్గం చూసుకున్నది ముందున్న నా బంగారు భవిష్యత్తులో. తన కొడుకు బాగా చదివి, వృద్ధిలో కొస్తాడనీ సంఘంలో పేరు ప్రతిష్ఠ లనే శాఖోప శాఖలు గల మహా వృక్షంగా పెరిగి పోతాడనీ తలపోశాడాయన. అంతేకాదు. ఆ మహావృక్షం నీడలో తను హాయిగా శేష జీవితం గడపొచ్చుననీ కలలు కన్నారాయన.

కాని, ఆయన కన్న కలలు నిజం కాలేక పోయాయి. కొడుకుగా నేనాయనకిచేయరాని ద్రోహం చేశాను. నన్ను ప్రేమించి పెళ్ళాడిన కామేశ్వరి అందానికీ, ఆస్తికీ పూర్తిగా దాసుణ్ణయి పోయాను.

నాన్నగారు రిటైరయ్యారు—

ఆ వూళ్ళో ఆయనకిక ఉండాలని అన్పించలేదు. గతంలో నేనూ, నా భార్య ఆయన పట్ల ఎంత నిర్లక్ష్యంగా ప్రవర్తించే వాళ్ళమో గుర్తుండి కూడా బరువులు దేరి మా వద్దకొచ్చాడు నాన్న.

ఆప్యాయతగా ఆదరించి, కొడుకుగా నా ధర్మాన్ని నెరవేర్చాల్సింది పోయి, ఏ కొడుకూ ప్రవర్తించని విధంగా ప్రవర్తించాను.

ఆయన పట్ల అన్యాయంగా వ్యవహరించాను.

ఆ రోజు ఇప్పటికీ బాగా జ్ఞాపకం నాకు—

ఆ సంఘటన ఇప్పుడు తల్చుకొంటే.. మనసంతా నిప్పులో వేసిన తాటాకులా దహించుకు పోతుంది.

కామేశ్వరికి నిత్యం బోలెడన్ని వ్యాపకాలు!



బౌద్ధ శిల్పం



చిత్రం—వి. పి. శర్మ

ఎప్పుడూ ఇంటి పట్టున సరిగా ఉండరు. ఉన్న ఇద్దరు పిల్లల్నీ ఆయనే చూసుకుంటుంది.

ఆ సాయంకాలం మహిళా మండలి అధ్యక్షురాలైన కామేశ్వరి కోసం చాలా మంది ఆడాళ్ళు వచ్చారు. అంతా ఘరానా కుటుంబాలకి చెందిన వాళ్ళే. అందులో ఏ ఒక్కరికీ ఇల్లూ పిల్లలూ అనే బాదరబందీ లేదు. రెక్కలు విప్పుకొని స్వేచ్ఛగా ఎగిరే పక్షులే అందరూ.

తమ భర్తల్నీ, పిల్లల్నీ వాళ్ళ మానాన వాళ్ళని వదిలేసి, 'స్త్రీల హక్కులు', 'సమాజోద్ధరణ' అంటూ తిరిగే సోకాల్డ్ ఆదర్శ గృహిణులే వాళ్ళంతా.

వాళ్ళమీద నా కేనాడూ సదభిప్రాయం లేదు. వన్నెల విసన కర్రల్లా .. ఏదో ఫాషన్ పెరేడ్‌కి వెళ్తున్నట్లు అతిగా అలంకరించుకున్న వాళ్ళని కామేశ్వరి సాదరంగా ఆహ్వానించింది.

మహిళా మండలి వార్షికోత్సవం ఏ విధంగా జరపాలి? ఏ మంత్రిగార్ని ఆహ్వానించాలి. . ? ఏ చీరలు కట్టుకొని వెళ్ళాలి? లాంటి విషయాల మీద వారి మధ్య నవ్వులతో. . చలోక్తులతో సంభాషణ సాగుతోంది.

అంత క్రితమే ఆఫీసు నుంచి వచ్చిన నేను, నా గదిలో విశ్రాంతి తీసుకుంటున్నాను. వాళ్ళు మాట్లాడుతున్న ప్రతిమాటా నాసకు స్పష్టంగా వినిపిస్తూనే ఉంది.

ఆ రోజు పని మనిషి రాలేదు. నవ్వులు, తుళ్ళింతల మధ్య ఈ సంగతి కామేశ్వరికి గుర్తు లేకుండా పోయింది. అలవాటుగా లోపలకు కేకేసింది.

"రంగమ్మా! ఏం చేస్తున్నావు లోపల? మాకందరికీ బోర్న్‌విటా కలిపి తీసుకురా!" అంటూ ఆజ్ఞ జారీ చేసింది.

ఐదు నిముషాలు గడిచినా లోపల్నించి ఎటువంటి సమాధానంగానీ, మనిషిగానీ, రాకపోవటంతో కామేశ్వరి చిరాగ్గా మళ్ళీ ఒకసారి పిల్చింది. అప్పటికీ ఎలాంటి అలికిడి లేక పోతే. . ఇంక తనే లేచింది రుసరుస లాడుతూ.

లోపల గదిలో ఏదో పుస్తకం చదువుకొంటున్న నాన్న తలెత్తి —"రంగమ్మ ఈరోజు పనికి రాలేదమ్మా" అని చెప్పాడు.

"ఏం? ఏడొచ్చింది దానికి? అది రాకపోతే మాత్రం మీరు కలిపి తీసుకు రాకూడదా బోర్న్‌విటా? అలా వూరికే కూర్చోకపోతే. ." అంది కోపంగా.

ఒక్క క్షణం తెల్లబోయినా మరో క్షణంలో తేరు కున్నాడు నాన్న. "సరేనమ్మా! మువ్వెళ్ళు.. ఐదు నిమిషాల్లో తీసుకొస్తాను" అని చెప్పి వంటింట్లో కెళ్ళాడు.

ఆధునిక నాగరికత అనే రంగుల్ని పూసుకున్న ఆ మహిళామణుల అంతరంగాల గురించి అంతగా తెలియని నాన్న, ట్రేలో బోర్న్‌విటాలతో హాల్లోకి వెళ్ళారు.

అప్పుడాయన కేవలం పంచె, బనియన్ మీద ఉన్నారు. భుజం మీద ఎప్పుడూ ఉండే తుండు గుడ్డ ఉంది.

అందరూ బోర్న్‌విటాలు త్రాగాక, అంత వరకూ అక్కడే నిలబడివున్న నాన్న.. కప్పులు తీసు

కాని తిరిగి లోపలికు రాబోతూంటే — "ఎవరు కామేశ్వరీ వాడు..? కొత్తగా పనికి పెట్టుకున్నావే! మొత్తానికి నీకు చక్కగా కుదురుతాయి పని మనుషులు..!" అన్న ఒక అపరిచిత గృహిణి ప్రశ్న వినిపించింది.

దాని వెనకనే సమాధానంగా— "ఆ! ఈ మధ్యనే మావారి గ్రామం నుంచి వచ్చాడు. దిక్కూ మొక్కూ ఎవరూ లేని దెబితే. పోనీలే బంగళా ముందు తోట పనులకూ, కారు తుడవడానికీ సిగ్గైరా కొన్ని పనులకి ఉంటాడని పెట్టుకొన్నాను" అన్న కామేశ్వరి మాటలు వినిపించి, అలాగే అచేతనంగా నిలబడి పోయారు నాన్న.

కోడలు మాటలు ఆయన హృదయాన్ని తీవ్రంగా గాయపర్చాయి. చెమర్చిన కళ్ళతో లోపలకు వెళ్ళి పోయారు.

ఈ మాటలు విన్న నేనూ నిర్ఘాంతపోయాను. కామేశ్వరికి నాన్న మీద ఏ మాత్రం గౌరవాభిమానాలు లేవని నాకు తెలిసినా.. మరీ ఇంత హీనంగా మాట్లాడి.. ఆయన్ని అవమానపరుస్తుందనుకోలేను.

కానీ, నేనామెను ఏ విధంగానూ మందలించలేక పోయాను. కారణం. ఆమెను ఏమీ అనడానికి లేదు. నేను అనుభవిస్తున్న ఆస్తి.. అంతస్తూ అంతా ఆమె సొత్తు. నామమాత్రంగా నేను ఉద్యోగం చేస్తున్నా నా జీతం ఏ మూలకో పోతుంది...!

నా ఆత్మ చచ్చిపోయింది. నోరు తెరవలేక పోయాను.

ఆ సాయంత్రమే నాన్న వెళ్ళి పోయారు. ఊరికి వెళ్తున్నప్పుడూ కూడా ఆయన్ని ఉండమని అడ్డుకోలేక పోయాను. కామేశ్వరితో తగాదా పడాల్సి వస్తుందన్న జంకుతో మౌనం వహించాను.

అంతే— ఆనాటి నుంచి ఈ రోజు వరకూ ఆ పల్లెటూర్లో ఆయన ఎలా ఉన్నారు..? సంరక్షణ ఎలా జరిగిపోతుంది? ఒక్క పెన్షన్ డబ్బుతోనే ఎలా బతగ్గలుగు తున్నాడు..?

ఈ విషయాల గురించి నేనెంత మాత్రం పట్టించుకోలేదు.

* * *

భానుమూర్తి నిజంగా నా కళ్ళు తెరిపించాడు. తల్లికోసం ఉద్యోగానికి రిజైన్ చేసిన భానుమూర్తి ఈ రోజు నిద్రాణమై ఉన్న నా హృదయాన్ని తట్టి లేపాడు.

నా కర్తవ్యాన్ని గుర్తు చేశాడు. నన్ను ప్రేమతో కడుపులో పెట్టుకుని సాకి, ఇంతవాణ్ణి కావడానికి కారకుడైన నాన్నని.. నాకు జన్మనిచ్చిన తండ్రిని ఇంత హీనంగా చూసిన నా సంస్కార మేపాటిది? ఆస్తి.. అంతస్తూ అనే వ్యామోహాలలో పడిపోయిన నేను, భార్య అడుపాజ్ఞల్లో గుడ్డిగా మెదిలిన నేను ఒక మనిషినేనా..?

నా కళ్ళు చెమర్చాయి. కర్చీఫ్‌తో అద్దుకుంటూ తిరుగులేని ఒక నిర్ణయం తీసుకొన్నాను.

* * *

ఆ రోజు సాయంత్రం క్లబ్బుకి వెళ్ళకుండా నేను ఇంటికే తిరిగొచ్చాను. తొందరగా వచ్చిన నన్ను చూసి కామేశ్వరి ఆశ్చర్యపోయింది.

దానికి తగ్గట్టుగా నేను "డ్రైవర్! వెంటనే కారు రెడీ చెయ్యి. మావూరు వెళ్ళాలి—రామాపురం" అన్నాను.

కామేశ్వరికి ఆ ఒక్క మాటతో అంతా అర్థమైంది. విసురుగా నా ముందుకొచ్చింది.

"ఇప్పుడు అక్కడికి కెందుకు" అంది.

"నాన్నని తీసుకు రావడానికి."

"అదే ... ఎందుకని అడుగుతున్నాను."

"ఆయనిక ఇక్కడే ఉంటాడు కామేశ్వరీ!"

కామేశ్వరి నా కేసి క్రోధంగా చూసింది.

"వీల్లేదు." అంది గొంతు హెచ్చించి తీవ్రంగా.

"ఏమిటి వీల్లేనిది?"

"మీరా నాన్నని తీసుకు రావటం."

"ఎందుకని?" అప్పటికీ నేను శాంతంగానే అడిగాను.

"అడ్డమైన వాళ్ళనీ తీసుకొచ్చి ఉంచడానికి ఇదేం ధర్మసత్రం కాదు."

"కామేశ్వరీ!" నిగ్రహించలేని కోపంతో బిగ్గరగా అరిచాను.

"మాటలు జాగ్రత్తగా రానీ. ఇన్నాళ్ళూ నీ మాటలకి తల ఒగ్గి నా కర్తవ్యాన్ని మరిచాను. మహాపాపం చేశాను. ఇక నీ ఆటలు సాగవు. నా తండ్రికి మర్యాదగా నీవు గౌరవం ఇచ్చి తీరాల్సిందే" ఎన్నడూ చూడని నా ఆవేశాన్ని చూసి కొద్దిగా భయపడింది కామేశ్వరి.

బదులుగా నోరు విప్పి జవాబేమీ ఇవ్వలేక పోయింది.

తిరిగి నేను నిక్కచ్చిగా అన్నాను.

"చూడు కామేశ్వరీ! ఇక నుంచి నీ ఆటలు కూడా పూర్తిగా మానుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా మహిళా మండలి కార్యక్రమాలు కట్టిపెట్టు. పిచ్చిపిచ్చి తిరుగుళ్ళు ... ఆ ఆడ రాక్షసులతో స్నేహాలూ ఇక పనికిరావు. పిల్లలిద్దర్నీ నువ్వే చూసుకోవాలి. ఆయాను మాన్పించేస్తాను.

నీ ఆస్తి అంతస్తూ నాకేం అక్కర్లేదు. అవి నాకున్నాయన్న దీమాతో నువ్వొకదానా ఏమేమో వూహించుకోకు. నా మాట కాదంటే నీ డబ్బుని మోపు చేసుకుని ... ఒంటరిగా గారెల్చి వస్తుంది జాగ్రత్త!"

ఈ మాటలు అని, నేను నా గదిలోకి చరచరా నడిచిపోయాను.

* * *

మర్నాడు పావు గంటకి —

డ్రస్ చేసుకొని, బయటికి వచ్చాను.

కారులో కూర్చొని పోనీయ్ అని చెప్పాను డ్రైవర్‌తో.

కారు కదిలింది.

హఠాత్తుగా భానుమూర్తి జ్ఞాపకం వచ్చాడు నాకు.

రేపు ఆఫీసు కెళ్ళగానే, అతని సెలవు గ్రాంటు చేసినట్టూ, అది పూర్తిగానే మంజూరు చేసినట్టే, అతనికి నా గా అంగీకరించ బడలేదనీ ... అతనికి టెలిగ్రామ్ ఇవ్వాలనుకున్నాను. ✱

